TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 251 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.07.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి

రాజేంద్రనగర్ : అమృత్ తెలంగాణ: రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు.

రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు.

ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి

కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. ఏ నాయకుడి జీవితంలోనైనా కోర్టు సముదాయాన్ని నిర్మించటమనేది అరుదుగా జరుగుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, పరస్పర ఆధారితాలుగా గౌరవంతో పనిచేస్తాయి. సామాన్య పౌరుడు న్యాయం కోసం తట్టే చివరి ద్వారం, ఆఖరి ఆశ్రయం న్యాయస్థానమే. నూతన హైకోర్టు సముదాయం న్యాయానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి క్రియాశీల జీవనాడిగా నిలవాలి.

రాబోయే వందేండ్లపాటు పేదలు, బలహీనులు, గొంతులేనివారు, అణగారిన వారు తమ వాణిని వినిపించుకోవడానికి వీలుగా ఈ న్యాయ దేవాలయం తన సేవలందించాలి. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయవ్యవస్థకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటమనేది కార్యనిర్వాహకవర్గం ముఖ్యమైన బాధ్యత. కోర్టులోని అన్ని విభాగాలు పరస్పర గౌరవంతో కలిసికట్టుగా పనిచేయాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. తీర్పులు, తీర్మానాలకే కాకుండా, న్యాయవ్యవస్థ పరిశీలనలు, అభిప్రాయాలను కూడా గౌరవిస్తాం. హైదరాబాద్‌లోని ప్రస్తుత హైకోర్టు భవనానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది వ్యాజ్యదారులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలను మున్ముందు తీర్చలేవు. అందువల్లే అత్యాధునిక ప్రాంగణాన్ని నిర్మించేందుకు సంకల్పించాం.

## కాఫీ టేబుల్ బుక్ ను ఆవిష్కరించిన సీఎం



ముధోల్ : అమృత్ తెలంగాణ:జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర లో సోమవారం ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ అభిలాష అభినవ్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌లో ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల,

నిర్మల్, బైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం, ఆదిలాబాద్‌కు నీళ్లందిస్తాం- సీఎం రేవంత్ రెడ్డి

### జూన్ 2లోపే ఎయిర్ పోర్టుకు శిలాఫలకం వేస్తాం

### దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను త్వరలోనే ఆదిలాబాద్ లో ప్రారంభిస్తాం

### మరోసారి కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుంది

### 2034 వరకు ప్రజా పాలన కొనసాగుతుంది



ఆదిలాబాద్, అమృత్ తెలంగాణ: తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను తిరిగి చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తాగు, సాగు నీటిని అందిస్తామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను ప్రారంభించేందుకు తానే వస్తానని కూడా చెప్పారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్టు ఏర్పాటునకు కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఆదిలాబాద్ ప్రాంతాన్ని పర్యాటక, పారిశ్రామిక కేంద్రంగా మారుస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు.

"ఆదిలాబాద్ జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. నాటి నుండి నేను, భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లాపైనే ప్రత్యేక దృష్టి సారించి అన్ని కార్యక్రమాలను ఇక్కడి నుండి మొదలు పెట్టాం. ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రణాళికలు లేకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా ఇంకా వెనకబడి ఉంది. అపారమైన వనరులు ఉన్నప్పటికీ ఆదిలాబాద్ ప్రజలు వెనకబడే ఉన్నారు. ఆదివాసీ పటేళ్లకు ఇచ్చిన హామీలు నెరువేరుస్తున్నాం. పాలమూరు సమానంగా ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తాం.

ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయం. విపక్షాలను మేము ఎప్పుడూ శత్రువులుగా చూడం. విపక్ష పార్టీ నేతలు మాకు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు. అభివృద్ధి ప్రణాళికలో అందరినీ భాగస్వామ్యం చేస్తున్నాం. విపక్ష నేతలు చెప్పిన సమస్యలు తీరుస్తున్నాం. ఆనాడు సీఎం, మంత్రులు వస్తున్నారంటే.. విపక్ష నేతలను అరెస్ట్ చేసి కట్టడి చేసేవారు. గత ప్రభుత్వంలో విపక్ష నేతలను గౌరవించిన సంస్కృతి లేదు. కానీ.. మేము విపక్ష నేతలను వేదికపైకి పిలిచి గౌరవిస్తున్నాం. మాది ప్రజాస్వామిక పాల. ప్రతిపక్షాలకు కూడా అవకాశం ఇస్తాం. మా ఎంపీ, ఎమ్మెల్యేలు లేని చోట కూడా నిధులిచ్చి అభివృద్ధి చేస్తున్నాం. నిర్మల్ లో మా ఎమ్మెల్యే లేకపోయినా 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం.

ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్, యూనివర్సిటీ..

మహిళల ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి 10వేల కోట్లు ఖర్చు చేశాం. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం. ఆహానా పెళ్ళంట సినిమా తరహాలో కోడిని వేలాడదీసినట్టు ఆనాడు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను చూపించారు. 3 కోట్ల 17 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. జిల్లా, రెవెన్యూ, మండల, గ్రామాల సరిహద్దులు 2027 వరకు మార్చొద్దని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం.. కులేశ్వరం అయింది. తుమ్మిడిహెట్టి నుండి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభిస్తాం. కేంద్రంతో మాట్లాడి.. జూన్ 2న ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రారంభిస్తాం. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్ లో ప్రారంభిస్తాం. భూసేకరణ జరుగుతుంది. ఆదిలాబాద్ లో త్వరలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తాం.

నా మనవడికి బాసర క్షేత్రంలోనే అక్షరాభ్యాసం చేయించాం. బాసర ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్లు కేటాయించాం. ఇంకా అవసరం అయితే కేటాయిస్తా. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి పుష్కరాల్లో భాగంగా ఆలయాలను అభివృద్ధి చేస్తాం. ఆదిలాబాద్ జిల్లాకు వచ్చినప్పుడల్లా నిధులు తీసుకొస్తూనే ఉంటా.

గంజాయి, డ్రగ్స్, మందు బాట పట్టిన యువతను క్రీడలవైపు దారి మళ్లిస్తున్నాం. ఆదాయం పెంచాలి. పేదవాడికి పంచాలి అనేదే మా లక్ష్యం. కొంతమందికి మా అభివృద్ధి నచ్చడం లేదు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులు మేము చేస్తున్నాం. పిప్రి వేదికగా చెబుతున్నా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. 2034 వరకు ప్రజా పాలన కొనసాగుతుంది. మా హయాంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందిన జిల్లాగా మారుతుంది. పదేళ్లలో చేసిన 8 లక్షల కోట్ల అప్పుల నుండి ఇప్పుడిప్పుడే బయటపడేస్తుంటే విపక్షాలు సహకరించాలి కదా? అసెంబ్లీలో మాట్లాడదాం రండి అంటే రారు. బయట ప్రజలను మాత్రం మభ్య పెడతారు. నిర్బంధాల నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. తెలంగాణలో మళ్ళీ గడీల పాలన రానివ్వం. 2034 వరకు మా ప్రభుత్వం కొనసాగుతుంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ



హైదరాబాద్: : అమృత్ తెలంగాణ:బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం పనులకు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. హైదరాబాదు నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బాసరకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారు ఆలయంలో మనమడి అక్షరాభ్యాసం పూర్తి అయిన తర్వాత, ఆలయ పునర్నిర్మాణం కోసం మంజూరు చేసిన 225 కోట్ల రూపాయల పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో కలిసి భూమి పూజ చేశారు. అలాగే ముధోల్ కు 200 కోట్లరుపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కాంప్లెక్సు అక్కడే శంకుస్థాపన చేశారు. ఆలయ పూజారుల వేదమంత్రోచరణల మధ్య ఆలయ పునర్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభించారు. ముందుగా గడ్డ పారతో తవ్వి, ఇసుక, సిమెంట్ మిశ్రమాన్ని వేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి గొడం నగేష్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ కొమరయ్య, దండె విఠల్ , ఎమ్మెల్యే లు రామారావు పటేల్, బొజ్జు పటేల్, మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు, నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి, రేఖ శ్యామ్ నాయక్, స్థానిక సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## టోల్ ప్లాజాల వద్ద ఇకపై 'నో క్యాష్'..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ప్రకటించింది. ఇకపై టోల్ రుసుమును కేవలం డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పులతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. తాజా నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ రుసుమును ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లించాలి. ఒకవేళ వాహనానికి ఫాస్టాగ్ లేకపోతే, యూపీఐ ద్వారా సాధారణ




రుసుము కంటే 1.25 రెట్లు అధికంగా చెల్లించాల్సి వస్తుంది. టోల్ ప్లాజాల వద్ద నగదు స్వీకరించే కౌంటర్లు పూర్తిగా మూసివేయనున్నారు. అంతేకాకుండా, టోల్ మినహాయింపు కోసం తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) చూపించే విధానానికి కూడా ప్రభుత్వం స్వస్తి పలికింది. మినహాయింపు పరిధిలోకి వచ్చే ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు సైతం తమ వాహనాలకు తప్పనిసరిగా 'ఎగ్జెంప్టెడ్ ఫాస్టాగ్' తీసుకోవాలి.

## మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలు: మంత్రి వివేక్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలులోకి వస్తుందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం గిగ్ వర్కర్లకు కూడా వర్తిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం ద్వారా ఏర్పాటు చేసే బోర్డులో ప్రభుత్వంతో పాటు గిగ్ వర్కర్ల యూనియన్ సభ్యులు కూడా ఉ ంటారని, అగ్రిగేటర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేస్తూ, వారి నుంచి వసూలు చేసే 'సెస్' నిధులను కార్మికుల ఆరోగ్య, సామాజిక భద్రతకు వినియోగిస్తామని వివరించారు.

# బోత్ నియోజకవర్గంలోని పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పిప్రిలో బహిరంగ సభ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన నా ఆలోచన కాదు, రూ.1238 కోట్ల పనులకు శంకుస్థాపన చేశాం
రాష్ట్రానికి మానవీయ కోణం ఉంది అంతరాలు లేని సమాజం నిర్మాణమే మా లక్ష్యం
కోరితెచ్చుకున్న తెలంగాణ ప్రజలచే పాలించాలి, ఫ్యూడల్స్ తో కాదు
ప్రజలే కేంద్రంగా మా పాలన, ప్రజల ఆలోచన మా విధానం
ఈ రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం అన్న రీతిలో పరిపాలన సాగుతుంది, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం


సభ వేదికపై మహిళలకు చెక్కును అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృశ్యం


సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్యం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


సభకు హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పిప్రిలో బహిరంగ సభ నా ఆలోచన కాదు ముఖ్యమంత్రి ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అధికారుల ద్వారా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దామని సీఎం అన్నారు. పిప్పిరి నుంచి ఖమ్మం వరకు మీరు నడుస్తూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు ప్రజలు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు వాటిని వెంటనే సాంక్షన్ చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని, పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మీరు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి నిజం చేద్దాం, అదే నిజమైన ప్రజా పాలనాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఈ భారీ బహిరంగ సభకు సీఎం గారే కారణం. మండుటెండల్లో ఆనాడు నాతో నడిచి పాదయాత్రను విజయవంతం చేశారు ఈరోజు 1238 కోట్ల విలువైన పనులు అన్నిటికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇది ఒక రాజకీయ సభ కాదు ఆనాడు నేను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ సభ అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శంకుస్థాపన చేసుకునే కార్యక్రమం ఇది అని డిప్యూటీ సీఎం అన్నారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయి కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయి, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని యావత్ క్యాబినెట్ మేం పాలకులం కాదు సేవకులు అని ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి కి గాని డిప్యూటీ సీఎం గా నాకు కానీ మా క్యాబినెట్ సభ్యుల ఎవరికి ఆ ఆలోచన లేదు అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే 99% హామీలు అమలు చేసిన గొప్ప ప్రభుత్వం మాది అన్నారు. ఈ ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో నడుస్తున్నప్పుడు ఇల్లు లేదని 10 సంవత్సరాలుగా ఇల్లు కోసం గోడు వెళ్ళబోసుకుంటున్నామని అనేకమంది ఎన్నికల ముందు ఆవేదన వ్యక్తం చేశారు ఓవైపు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి సీఎల్పీ నేతగా నేను పాదయాత్ర చేశా ము. ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం ఒక్కో ఇంటిని 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నాం. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది అని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో సభ చేశాం నిన్న కూడా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని, రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు వారిని మహాలక్ష్మిలుగా భావిస్తూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. ప్రమాణ స్వీకారం చేసిన అర్ధగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తీసుకువచ్చాను ఇప్పటివరకు 300 కోట్ల సార్లు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు మహిళల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి అది వేల కోట్లు చెల్లించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణం ఉంది అంతరాలు లేని సమాజం నిర్మించాలన్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేశారు. ఒక్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నారు దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ తరహా పాఠశాలలు లేవు . అన్ని వర్గాల పిల్లలను ఒకే దగ్గర చదివిస్తూ వసుదైక కుటుంబం గా రాష్ట్రం ఎదగాలన్నదే సీఎం ఆలోచన అని తెలిపారు. ఈరోజు ఒక్కరోజే మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాదు కొత్తగా అనేక పథకాలు అమలు చేస్తుంటే ఇతర రాష్ట్రాల నుంచి ఫోన్లు చేసి మీ రాష్ట్రంలో ఎన్ని పథకాలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యపోతూ అడుగుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటి పెద్ద కు అనుకోని ప్రమాదం జరిగితే భరోసాగా నిలవాలన్న ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం .ఆదిలాబాద్ లాంటి జిల్లాల్లో బిడ్డలు పాఠశాలకు వెళ్లాలంటే అర్ధాకలితో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు తలకెక్కని పరిస్థితి, రాష్ట్రంలోని ఏ బిడ్డ కాలేకడుపుతో బడికి వెళ్ళవద్దని భావించిన సీఎం ప్రతిబిడ్డ బడికి రాగానే ఉదయం అల్పాహారంతో పాటు రాగి జావా లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించాం అని తెలిపారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని కాదు రాష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారు అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం అదృష్టంగా ప్రజలు భావించాలి అన్న రీతిలో పరిపాలన సాగుతుంది ఎంతో దూరం నుంచి ఎండలో పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చారు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం గా నేను క్యాబినెట్ సహచరులం అందరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాం, పేదలు రైతుల పరిస్థితి తెలిసిన వాళ్లమని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగాలి ప్రజల ఆలోచన మా విధానం ప్రజల ఆలోచన మా ఎజెండా అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో రాష్ట్రం పోటీ పడాలనేదే మా క్యాబినెట్ ఆలోచన, మాకు వ్యక్తిగత అజెండాలు లేవు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం బాగుపడాలి, మహిళలు, పేదలు బాగుపడాలి.కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల చేత పరిపాలించబడాలి ఫ్యూడల్స్ ద్వారా కాదు అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన, ప్రజల కోసం ఆలోచన చేసే ప్రభుత్వాన్ని గుండెలో పెట్టుకొని కాపాడుకోవాలి అన్నారు. సీఎల్పీ నేతగా తాను పిప్రి నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం ప్రజలకు చేరవేస్తున్నాం పైసా పైసా పోగు చేస్తాం ప్రజలకే పంచుతాం అన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్నారు.

# ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


ప్రజలకు నమస్కారం తెలియజేస్తున్న సీఎం మరియు డిప్యూటీ సీఎం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని తెలిపారు. బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన--ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అభివృద్ధిపై తన ప్రభుత్వ ఉక్కు సంకల్పాన్ని చాటారు. కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి ఉన్న ఈ నేలను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలలో విప్లవాత్మక మార్పులు

గత ప్రభుత్వాలు చేయని పలు వినూత్న నిర్ణయాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం వెల్లడించారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, దీనిపై ఇప్పటివరకు సుమారు 10 వేల కోట్లు వ్యయం చేశామని తెలిపారు. మహిళలను కేవలం ప్రయాణికులుగా కాకుండా బస్సుల యజమానులుగా మారుస్తున్నామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ వారికి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి హైదరాబాద్ హైటెక్ సిటీలో ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 22,500 కోట్ల వ్యయంతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. ఇప్పటికే లబ్ధిదారుల ఖాతాల్లో 5,400 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని 3.17 కోట్ల మందికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఆదిలాబాద్‌ను అభివృద్ధి హబ్‌గా తీర్చిదిద్దుతాం

జిల్లా అభివృద్ధి దిశగా పలు కీలక ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి, ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర అనుమతులు సాధించామని తెలిపారు. వీలైతే జూన్ 2న శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో యూనివర్సిటీ స్థాపనకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నామని, భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద పునఃప్రారంభించి, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రాధాన్యం


బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి 225 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజల సేవే ధ్యేయం

తాము పాలకులం కాదని, ప్రజల సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి రెండు నెలలకోసారి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఈ సభ తన ఆలోచన కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించామని స్పష్టం చేశారు. రూ.1,238 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని, ప్రజల ఆలోచనలే ప్రభుత్వ విధానాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న విధంగా ప్రజల చేతనే పాలన జరగాలని, ఫ్యూడల్ విధానాలకు తావులేదని స్పష్టం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన ప్రజా పాలన అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. ఆ దిశగా పిప్రి నుంచి ఖమ్మం వరకు ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సభ రాజకీయ కార్యక్రమం కాదని, ప్రజలతో ఏర్పడిన అనుబంధానికి ప్రతీక అని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సాధించిందని తెలిపారు. పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.22,500 కోట్ల వ్యయంతో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మహిళలు 300 కోట్ల సార్లు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. విద్యా రంగంలో భాగంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణం చేపట్టామని, ఒక్కో పాఠశాలను రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డ ఆకలితో బడికి వెళ్లకూడదనే ఉద్దేశంతో అల్పాహారం పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమం చేపట్టామని వివరించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే స్థాయికి చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తదితరులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా 30,149 స్వయం సహాయక సంఘాలకు (SHG) రూ. 53 కోట్ల 50 లక్షల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఎంపిక చేసిన ఐదుగురు లబ్ధిదారులకు (కిష్టయ్య, రాధ, భాగ్య, పద్మ, సుబ్బ) ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఉత్తమ పాలన కనబరిచిన 5 గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ (ISO) సర్టిఫికేషన్లను అందజేశారు. సీఎం కప్ స్టేట్ ఛాంపియన్‌షిప్ ఆదిలాబాద్ విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ సభలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడి ఏ పి ఓ యువరాజ్ మర్మట్, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, శాసన సభ్యులు పాయల శంకర్, వెడ్మ బొజ్జు,ఎమ్మెల్సీ విఠల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,ఇతర ప్రజా ప్రతినిధులు ,వివిధశాఖలఅధికారులు,ప్రజలు,సిబ్బంది, తదితరులు.

# ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయండి..

## ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన గంగవ్వ


జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 06: జగిత్యాల జిల్లా, మల్యాల మండలం లంబాడిపల్లె గ్రామానికి ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని మై విలేజ్ షో గంగవ్వ కలెక్టర్ సత్యప్రసాద్‌ను ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో వడ్లు కొనుగోలు సదుపాయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వడ్లను ఆరబెట్టడానికి స్థలం లేకపోవడంతో పాటు, పక్క గ్రామ భూములపై వివాదాలు తలెత్తుతున్నాయని తెలిపారు. తమ గ్రామానికి ప్రత్యేకంగా ఐకేపీ సెంటర్‌కు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ నగేష్ మరియు జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారులి




జెండా ఎగరవేస్తున్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం గర్వకారణమని తెలిపారు. కేవలం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైన పార్టీ, నేడు కోట్లాది కార్యకర్తలతో దేశవ్యాప్తంగా విస్తరించిందని చెప్పారు. బీజేపీ కార్యకర్తలపై ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, దేశం కోసం సైనికులు ఎంత అంకితభావంతో పనిచేస్తారో, అదే స్థాయి నిబద్ధతతో బీజేపీ కార్యకర్తలు దేశ సేవలో పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి, ఎలాంటి స్వార్థం లేకుండా కృషి చేసే శక్తి బీజేపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. పార్టీ బలానికి మూలం కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా బీజేపీ రోజు రోజుకు బలపడుతోందని, ప్రస్తుతం 8 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు 3 మంది ఎమ్మెల్సీలతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 22 మంది కౌన్సిలర్లు గెలవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఇది సరిపోదని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, ప్రజలంతా బీజేపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ వేద వ్యాస్ . జోగు రవి రాజు. రాకేష్. సాయి. పోశాను జీవన్ శ్రీకాంత్. నగేష్. సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 06:పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బీజేపీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 47 ఏళ్ల క్రితం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు మెజారిటీతో దేశ పరిపాలన కొనసాగిస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, యోగి వంటి నాయకుల కృషితో ఇది సాధ్యమైందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య







అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 6, 2026: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా అధికారులు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా వివరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగాహౌహౌఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో వరి వంగడాలను తయారు చేయడానికి పాటించే పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.హౌహౌనీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతనహౌహౌభవనం, గ్రామంలో కంపోస్ట్ షెడ్ లో తయారు అవుతున్న ఎరువును పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఎ. ఈ. ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ. కార్తీక్, పంచాయితీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అడవికి నిప్పు పెట్టిన వ్యక్తికి రిమాండ్..

అమృత్ తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 6, 2026: తాడ్లపేట్ రేంజ్ పరిధిలోని తపాల్పూర్ సెక్షన్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికివేత,అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టిన ఘటనకు సంబంధించి అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని తాలాపేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. ఈ కేసులో నిందితుడు-ా1. జైనేని రాజేష్ ఏ జైనేని రాజం, తండ్రి భీమయ్య, ఊట్ల గ్రామం, దండేపల్లి మండలం వాసి. ఇతడు తపాల్పూర్ సెక్షన్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా చెట్ల నరికివేతకు పాల్పడటమే కాకుండా అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టినట్టు విచారణలో తేలిందన్నారు.

# గోమాత సేవలో నిత్యసాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు



మెట్‌పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 06 : నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మెట్‌పల్లి పట్టణంలోని చెన్నకేశవనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న గోమాతలకు పండ్లను తినిపిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతలను ప్రేమతో సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.గోవులు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, గోమాతను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని డాక్టర్ రఘు అన్నారు. గోవులను కాపాడటం, వాటికి ఆహారం అందించడం వంటి సేవలు సమాజానికి మేలుకలిగించే పుణ్యకార్యాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొని గోసేవలోభాగస్వాములయ్యారు. డాక్టర్ రఘు గారి సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుతున్నారు.

# కుల, మత, రాజకీయ లపై రెచ్చగొట్టే వారిపై చట్టపరమైన చర్యలు : ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 6 ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యొక్క వాట్సాప్ గ్రూప్ లలో గాని వ్యక్తిగత వాట్సాప్ స్టేటస్ లలో లేదా సోషల్ మీడియాలో గాని కులాల మధ్య మతాల మధ్య రాజకీయ పార్టీల మధ్య గానీ రెచ్చగొట్టే విధంగా గానీ కించపరిచే విధంగా గానీ ఎవరైనా పోస్టులు పెట్టినట్లయితే అట్టి పోస్ట్ పెట్టిన వ్యక్తి పైన మరియు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ ల పైన కేసు నమోదు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు

# ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బాసర క్షేత్ర పర్యటన

## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి బాసర క్షేత్ర పర్యటన ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.


ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, అలాగే ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా సూచనలకు సహకరించిన జిల్లా ప్రజలకు జిల్లా పోలీసు శాఖ తరఫున లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్




మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హెూల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హెూప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com